రాఘవాపురంలో వైద్య శిబిరం

ఆళ్ళపల్లి,ఆగస్టు 23: మండలంలోని రాఘవాపురం గ్రామంలో స్థానిక పీహెచ్పీ డాక్టర్ సంఘమిత్ర ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని శుక్రవారం ఏర్పాటు చేశారు. 84 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఐదుగురికి జ్వరాలు ఉన్నట్లు గుర్తించారు. కార్యక్రమంలో హెల్త్ ఆసిస్టెంట్లు శ్రీధర్‌బాబు, ఎం నరేశ్, ఆశ కార్యకర్తలు రాజకుమారి, రేవతి పాల్గొన్నారు.

నేడు భద్రాద్రిలో ట్రైకార్ చైర్మన్ పర్యటన

బూర్గంపహాడ్ (భద్రాచలం), ఆగస్టు 23: తెలంగాణ షెడ్యూల్డ్ ట్రైబ్స్, కోఆపరేటివ్ ఫైనాన్స్ డెవలప్‌మెంట్, కార్పొరేషన్ చైర్మన్(ట్రైకార్) తేజావత్ బెల్లయ్య నాయక్ శనివారం భద్రాచలంలో పర్యటిస్తారని భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్ శుక్రవారం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తొలుత శనివారం ఉదయం సీతారామచంద్రస్వామిని దర్శించుకుంటారని, అనంతరం ఐటీడీఏ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు, ట్రైకార్‌కు సంబంధించిన పనులపై ఐటీడీఏ యూనిట్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహిస్తారని తెలిపారు. మధ్యాహ్నం శానిటరీ న్యాప్కిన్ తయారీ యూనిట్, ఎంఎస్ఎంఈ యూనిట్ కేంద్రాలను సందర్శిస్తారని తెలిపారు.

18 నుంచి డీఈఈ పరీక్షలు

కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఆగస్టు 23: డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్(డీఈఈ) ద్వితీయ సంవత్సరం పరీక్షలు సెప్టెంబర్ 18 నుంచి 24వ తేదీ వరకు చుంచుపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరుగుతాయని డీఈవో వెంకటేశ్వరాచారి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9.00 నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు ఉంటాయని వివరించారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

అశ్వారావుపేట టౌన్, ఆగస్టు 23 : పట్టణ పరిధిలోని ఆశ్రమ పాఠశాలల్లో శుక్రవారం పీహెచ్‌సీ వైద్యులు డా. రామదాసు నాయక్ విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. మహాత్మా జ్యోతీరావు పూలే బాలికలు, బాలురు ఆశ్రమ పాఠశాలలో 58 మంది విద్యార్థులకు జ్వర పరీక్షలు నిర్వహించగా అందులో ముగ్గురు జ్వరంతో బాధపడుతున్నట్లు గుర్తించి వారికి చికిత్స చేసి మందులు అందజేశారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ.. విద్యార్థులు వ్యక్తిగత శుభ్రతను పాటించడంతోపాటూ నివసించే ప్రదేశం పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. ఈ శిబిరంలో సిబ్బంది ప్రసాద్, అరుణ పాల్గొన్నారు.

క్రీడాపోటీలను విజయవంతం చేయండి

అశ్వారావుపేట టౌన్, ఆగస్టు 23 : వచ్చే నెలలో జరిగే మండల స్థాయి క్రీడా పోటీలను విజయవంతం చేయాలని ఎంఈవో కీసరి లక్ష్మీ కోరారు. శుక్రవారం ప్రధానోపాధ్యాయుల సమావేశం మండల విద్యావనరుల కేంద్రంలో జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సెప్టెంబర్ 10, 11, 12 తేదీలలో మూడు రోజుల పాటూ స్థానిక వ్యవసాయ కళాశాల క్రీడా ప్రాంగణంలో జరుగుతాయని, అందుకు మండల పరిధిలోని ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల విద్యార్థులకు పోటీలు నిర్వహించబడతాయని పేర్కొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

CHANGE OF NAME

I, **K.VIMALA** (Old Name) D/o, **NARSAIAH KOPPU,** R/o. H.No.1-3-78/3, Saradhi Nagar, Khammam Urban Mandal, Khammam Dist, Telangana State. Hereby Change my Name as **VANGALA VIMALA** (New Name) W/o.**VANGALA BALACHANDER** for all purpose.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించ కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అక్రమాలకు అడ్డాగా ఇల్లెందు సొసైటీ

ఇల్లెందు రూరల్, ఆగస్టు 23 : ఇల్లెందు కోఆపరేటివ్ సొసైటీ అక్రమాలకు అడ్డాగా మారుతుందని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథ నాయకులు నాయిని రాజు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాణిక్యారంలో 70 యూరియా బస్తాలు పట్టుబడడం విచారకరమన్నారు. రైతులు నష్టపోతున్నా వ్యవసాయాధికారులు పట్టించుకోవడం లేదన్నారు. వ్యాపారుల గోడౌన్‌లలో యూరియా బస్తాలు పుష్కలంగా ఉన్నాయని, సొసైటీ కార్యాలయంలో ఉండాల్సిన బస్తాలు వ్యాపారుల గోడౌన్‌లో ఏం చేస్తున్నాయని ప్రశ్నించారు. ప్రభుత్వం, వ్యవసాయాధికారులు వెంటనే అక్రమంగా తరలిస్తున్న యూరియా బస్తాలపై విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు ఆవుల కిరణ్, అజ్మీర బిచ్చ, బోస్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అజ్మీరా బావ్‌సింగ్

డీసీసీబీ డైరెక్టర్‌ను తొలగించాలి

బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు అజ్మీరా బావ్‌సింగ్

ఇల్లెందు రూరల్, ఆగస్టు 2 : కాంగ్రెస్ నాయకుడు, డీసీసీబీ డైరెక్టర్ జనగం కోటేశ్వరావును తక్షణమే పదవి నుంచి తొలగించాలని బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు అజ్మీర బావ్‌సింగ్ అన్నారు. శుక్రవారం ఈ మేరకు ఆయన విలేకరులతో మాట్లాడారు. ఇల్లెందు కో ఆపరేటివ్ సొసైటీలో అక్రమాలకు తెరలేపడాన్ని ఖండిస్తున్నామన్నారు. యూరియా బస్తాలను అక్రమంగా నిల్వ చేసి రైతులకు అధిక ధరలకు విక్రయించే వారికి కొమ్ము కాయడం రైతులను దగా చేయడమేనన్నారు. అధికార పార్టీ నాయకులు, అధికారులు ఇలాంటి డ్రామాలకు తెరలేపడాన్ని రైతులు క్షమించరన్నారు. తక్షణమే డీసీసీబీ డైరెక్టర్‌ను పదవి నుంచి తొలగించి అక్రమ యూరియా బస్తాలను నిల్వ ఉంచిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో హరిప్రసాద్‌యాదవ్, బానోత్ బిచ్చ, అజ్మీర శంకర్, గుగులోత్ కిరణ్, గుగులోత్ మాన్య పాల్గొన్నారు.

యూరియా అక్రమాలపై విచారణ

ఇల్లెందు రూరల్, ఆగస్టు 23 : యూరియా అక్రమాలపై ఏడీఏ లాల్ చంద్‌తోపాటు కోఆపరేటివ్ సొసైటీ జిల్లా అధికారులు రమేశ్ బృందంతో కలిసి రికార్డులను తనిఖీ చేశారు. శుక్రవారం పట్టణంలోని పీఏసీఎస్ కోఆపరేటివ్ సొసైటీలో విచారణ చేపట్టారు. మాణిక్యారంలో 70 యూరియా బస్తాలు ఎవరి పేరు మీద ఉన్నాయో విచారణ చేశారు. అదే విధంగా రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. 46 యూరియా బస్తాలు అవకతవకలు జరిగినట్లు విచారణలో తేలినట్లు ఏడీఏ తెలిపారు. డీసీసీబీ డైరెక్టర్ జనగం కోటేశ్వరరావుపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తనిఖీల్లో అధికారులు ప్రవీణ్ ప్రకాశ్, రామకృష్ణ, వంశీనాయక్, కనకదుర్గ, కుమారి పాల్గొన్నారు.

విచారణ చేపడుతున్న సీనియర్ ఇన్‌స్పెక్టర్ రమేశ్

భద్రాద్రి రామయ్యకు సర్వాంగ స్వర్ణకవచాలంకరణ

కల్యాణం జరిపిస్తున్న అర్చకులు

బూర్గంపహాడ్ (భద్రాచలం), ఆగస్టు 23: భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థానంలో శుక్రవారం అంతరాలయంలోని మూలవరులకు బెంగుళూరు భక్తులు రూ.5కోట్లతో తయారుచేయించి సమర్పించిన సర్వాంగ స్వర్ణ కవచనాలను అర్చకులు ధరింపచేశారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతసేవ, ఆరాధన, ఆరగింపు, నిత్యహోమాలు, నిత్యబలిహరణం తదితర నిత్యపూజలు జరిపారు. అనంతరం స్వామివారి నిత్యకల్యాణ మూర్తులను బేడా మండపానికి తీసుకొచ్చి నిత్యకల్యాణం నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న దాతలకు శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలు అందజేశారు.

చిత్రకూట మండపంలో శ్రీమద్భాగవత నవమ సప్తాహం

బూర్గంపహాడ్ (భద్రాచలం), ఆగస్టు 23: భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థానంలో శ్రీమద్భాగవత నవమ సప్తాహ పారాయణ కార్యక్రమాలను శుక్రవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. శుక్రవారం నుంచి 30వ తేదీవరకు ఈ శ్రీమద్భాగవత నవమ సప్తాహ కార్యక్రమాలు జరుగుతాయని ఆలయ ఈవో రమాదేవి తెలిపారు. తొలిరోజు త్రిదండి అహోబిల రామానుజ జీయర్‌స్వామి హాజరై చిత్రకూట మండపంలో శ్రీమద్భాగవత నవమ సప్తాహంపై ప్రవచనాలు చేశారు. సప్తాహ పారాయణాన్ని భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో ఆలకించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు, ఉద్యోగులు, భక్తులు పాల్గొన్నారు.

రామయ్యను దర్శించుకున్న అహోబిల చినజీయర్‌స్వామి

భద్రాచలం సీతారామచంద్రస్వామిని త్రిదండి అహోబిల చినజీయర్ స్వామిజీ శుక్రవారం దర్శించుకున్నారు. తొలుత ధ్వజస్తంభం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించగా ఆలయ అర్చకులు స్వామిజీకి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం లక్ష్మీతాయారు అమ్మవారిని, అభయాంజనేయస్వామిని దర్శించి పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఆలయ విశిష్టతను వివరించి శేషవస్త్రాలు, రామయ్య తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఈవో రమాదేవి, ఆలయ అర్చకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

కనకదుర్గమ్మకు కుంకుమార్చనలు

దుమ్ముగూడెం, ఆగస్టు 23: మండలకేంద్రమైన లక్ష్మీనగరంలోని శ్రీకనకదుర్గమ్మ అమ్మవారికి మూడోవ శుక్రవారం సందర్భంగా శ్రావణ మాస పూజలను భక్తులు చేశారు. ఈ సందర్భంగా అర్చకులు అమ్మవారికి విశేషాలంకరణ చేసి భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు అమ్మవారిని దర్శించి కుంకుమపూజలు నిర్వహించారు.

ప్రభుత్వ భూమిలో బోర్డు పాతిన రెవెన్యూ అధికారులు

హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేస్తున్న రెవెన్యూ అధికారులు

మణుగూరు టౌన్, ఆగస్టు 23: మణుగూరు మున్సిపాలిటీలోని రాజీవ్‌గాంధీ నగర్ ప్రాంతంలోని 138 సర్వే నంబరులోని ప్రభుత్వ భూమిని కొందరు వ్యక్తులు లారీలు నిలిపి ఆక్రమించుకునే ప్రయత్నం చేశారు. తహసీల్దార్ రాఘవరెడ్డి ఆదేశాల మేరకు ఆర్ఐ, సిబ్బంది ఆ ఆక్రమణ భూమిలో శుక్రవారం హెచ్చరిక బోర్డు ను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో లీలావతి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రైతుల పాలిట శాపంగా రుణమాఫీ

సారపాక, ఆగస్టు 23: రుణమాఫీ కోసం ప్రభుత్వ నిబంధనలు రైతుల పాలిట శాపంగా మారాయని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకుడు డీ పున్నంచంద్ అన్నారు. శుక్రవారం ఆయన సారపాకలో మాట్లాడారు. ఇప్పటికే మూడు విడతల్లో రూ.2లక్షల వరకు రుణాలు ఉన్న రైతులకు రుణమాఫీ రాకపోతే వారికి త్వరలో అమలు చేస్తామని రైతులకు మభ్యపెడుతున్నారని అన్నారు. బ్యాంకుల్లో ఎంత రుణం ఉన్నప్పటికీ ప్రభుత్వం రూ.2 లక్షల రుణమాఫీ అమలు చేస్తామని మిగిలిన మొత్తాన్ని చెల్లించాలని మంత్రులు చెబుతున్నారని పేర్కొన్నారు. ఆర్టీసీ బస్సుల్లో ఎలాంటి నిబంధనలు లేకుండా ఉచిత ప్రయాణం కల్పిస్తుందని, రైతుల రుణమాఫీ విషయంలో మాత్రం నిబంధనలు పెట్టడాన్ని కాంగ్రెస్ శ్రేణులు సైతం తప్పుబడుతున్నారని పేర్కొన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచాలి

సారపాక, ఆగస్టు 23: పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటే విషజ్వరాలు, అంటువ్యాధులను నియంత్రించవచ్చని డాక్టర్ కృష్ణప్రసాద్, పంచాయతీ కార్యదర్శి విజయ్ అన్నారు. శుక్రవారం జీకేఎఫ్, క్లైమ్ ట్రేక్ ఇండియా లిమిటెడ్ సంస్థల ఆధ్వర్యంలో పినపాక పట్టీనగర్, మోరంపల్లిబంజర్, బూర్గంపహాడ్, సోంపల్లి గ్రామాల్లోని పాఠశాలల్లో బాల, బాలికలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. అనంతరం పాఠశాలల హెచ్ఎంలు ఆదినారాయణరెడ్డి, గీతా జ్యోతి, సుశీల, ఉషారాణి, జేకేఎఫ్, క్లైమ్‌ట్రెక్ సంస్థల ప్రతినిధులు రజియాబేగం, లలిత, సరస్వతి, సౌమ్య, రీనా, ప్రియాంక, స్వరూపలు 350 మంది విద్యార్థినులు, మహిళలకు శానిటరీ ప్యాడ్స్, హ్యాండ్‌వాష్‌లు అందజేశారు.

పైపు లీకేజీతో పంట నష్టం

పైపు లీకేజీ ప్రదేశాన్ని పరిశీలిస్తున్న అధికారులు

పాల్వంచ రూరల్, ఆగస్టు 23: పంట పొలాల మధ్య నుంచి వెళుతున్న భగీరథ మంచినీటి పైపు లీకేజీని అధికారులు అరికట్టాలని మండలంలోని జగన్నాథపురం రైతులు కోరుతున్నారు. తోగ్గూడెం నుంచి పాల్వంచ పట్టణంలోని వివిధ ప్రాంతాలకు భగీరథ మంచినీటి పైప్ లైన్.. జగన్నాథపురం రైతు పొలాల నుంచి వెళుతున్నది. కొన్నిసార్లు ఆ పైప్‌లైన్ లీకవుతుండడంతో ఆ నీరు సమీపంలోని పొలాల్లో నిలిచిపోతున్నది. దీంతో ఆ రైతులు నష్టపోతున్నారు. పొలాల్లోని పైప్‌లైన్ లీకేజీతో శుక్రవారం కూడా పెద్దఎత్తున నీరు పొలాల్లో నిలిచింది. బాధిత రైతుల ఫిర్యాదుతో మిషన్ భగీరథ ఈఈ నళిని, డీఈ సాయి, ఏఈ మల్లికార్జున్.. ఆ లీకేజీ ప్రదేశాన్ని పరిశీలించారు. వెంటనే మరమ్మతు పనులు చేపడతామని రైతులకు హామీ ఇచ్చారు.

పెండింగ్ వేతనాల చెల్లింపునకు వినతి

పాల్వంచ, ఆగస్టు 23: ప్రభుత్వ ఆస్పత్రిలోని కాంట్రాక్టు కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలని కోరుతూ సూపరింటెండెంట్ డాక్టర్ రాంప్రసాద్‌కు ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యుడు బండి నాగేశ్వరరావు శుక్రవారం వినతిపత్రం ఇచ్చారు. నాయకులు వీసంశెట్టి పూర్ణచందర్‌రావు, అడుసుమల్లి సాయిబాబా, అన్నారపు వెంకటేశ్వర్లు, సుధాకర్, శంకర్, కనకదుర్గ తదితరులు పాల్గొన్నారు. స్వచ్ఛ భారత్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించడంతోపాటు రూ.10వేలు వేతనం కోరుతూ ఏఐటీయూసీ పట్టణ అధ్యక్షుడు అన్నారపు వెంకటేశ్వర్లు శుక్రవారం మున్సిపల్ కమిషనర్ వినతిపత్రం ఇచ్చారు. నాయకుడు వెంకట్రామయ్య, స్వచ్ఛ ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

సర్వజన ఆసుపత్రి ఎదుట ధర్నా

మాట్లాడుతున్న అన్నవరపు కనకయ్య

కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఆగస్టు 23: స్థానిక సర్వజన ఆసుపత్రిలోని సమస్యలను పరిష్కరించాలన్న డిమాండుతో సీపీఎం నాయకులు ఆసుపత్రి ఎదుట శుక్రవారం ధర్నా నిర్వహించారు. జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య మాట్లాడుతూ.. ఇక్కడి సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినప్పటికీ పరిష్కారం కాలేదన్నారు. నాయకులు లిక్కి బాలరాజు, భూక్యా రమేష్, వీరన్న, లక్ష్మి, రమేష్, వీరబద్రం తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎంపీ కేంద్రాల తనిఖీ

ఆర్ఎంపీ కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న డాక్టర్ నేహా అమ్రిన్

చుంచుపల్లి, ఆగస్టు 23: మండలంలోని పెనగడప గ్రామంలోగల ఆర్ఎంపీల కేంద్రాలను పెనగడప పీహెచ్‌సీ డాక్టర్ నేహా అమ్రిన్, జిల్లా డిప్యూటీ డెమో ఎండీ ప్రైజ్ మొహియుద్దీన్ శుక్రవారం తనిఖీ చేశారు. సాయి మహాలక్ష్మి ఫస్ట్ ఎయిడ్ సెంటర్ నిర్వాహకుడైన ఆర్ఎంపీ వైద్యంతో మరింతగా అస్వస్థుడైన కట్ట వీరభద్రం ఇంటికి వెళ్లి వివరాలు తెలుసుకున్నారు. శ్రీసాయి మహాలక్ష్మి ఫస్ట్ ఎయిడ్ సెంటర్ తనిఖీకి వెళ్లినప్పుడు దానికి తాళం వేసి ఉంది. ఆర్ఎంపీ అందుబాటులో లేరు. దానిని అధికారులు సీజ్ చేశారు. 4 ఇంక్లైన్‌లోని మదర్ థెరిసా ఫస్ట్ ఎయిడ్ సెంటర్‌ను తనిఖీ చేశారు. పరిమితికి మించిన వైద్యం చేయవద్దని ఆర్ఎంపీలతో చెప్పారు.

సెక్యూరిటీ గార్డుల నియామకాలపై ఫిర్యాదు

ఫిర్యాదు చేస్తున్న నిర్వాసితులు

రామవరం, ఆగస్టు 23: సింగరేణి ప్రైవేట్ సెక్యూరిటీ శ్రీసాయిరాం ఏజెన్సీ చేపడుతున్న గార్డుల నియామకాల్లో అవకతవకలు జరుగుతున్నాయని, నిర్వాసిత-ప్రభావిత ప్రాంతానికి చెందిన తమకు అన్యాయం జరుగుతోందని కొందరు యువకులు శుక్రవారం ఏరియా జీఎంకు ఫిర్యాదు చేశారు. ఈ నియామకాలపై పూర్తి స్థాయిలో విచారణ జరిపించి, తమకు న్యాయం చేయాలని కోరారు. ఫిర్యాదు చేసిన వారిలో మాజీ సర్పంచ్ గుమ్మడి సాగర్, ఎంపీటీసీ మాజీ సభ్యుడు ఇళ్ల పరమేష్, ధన్బాద్ మాజీ సర్పంచ్ బానోత్ రాందాస్ తదితరులు ఉన్నారు.

రైతులు గ్రీవెన్స్‌లో దరఖాస్తు చేసుకోవాలి



దరఖాస్తులను స్వీకరిస్తున్న ఏడీఏ

అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 23 : పంట రుణమాఫీ కానీ రైతులు గ్రీవెన్స్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఏడీఏ రవికుమార్ తెలిపారు. శుక్రవారం స్థానిక రైతువేదికలో నిర్వహిస్తున్న గ్రీవెన్స్‌ను ఆయన పరిశీలించి, రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రైతులు గ్రీవెన్స్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈవోలు, రైతులు పాల్గొన్నారు.

తప్పులు లేని ఓటరు జాబితాను సిద్ధం చేయాలి

అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 23 : తప్పులేని ఓటరు జాబితాను సిద్ధం చేయాలని తహసీల్దార్ జగదీశ్వర్ ప్రసాద్ అన్నారు. శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన బీఎల్వోల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... ఇంటింటి సర్వేలో భాగంగా ఓటరు యొక్క వివరాలను నమోదు చేయాలని, ఓటరు సవరణలు, తొలగింపులు చేపట్టాలన్నారు. 18ఏండ్లు నిండిన యువత ఓటు హక్కుకు దరఖాస్తు చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు.

ఉపాధ్యాయుల నిరసన

టేకులపల్లి, ఆగస్టు 23 : ఉపాధ్యాయులకు సీపీఎస్ అమలు చేసిన రోజును బ్లాక్‌డేగా నిరసిస్తూ శుక్రవారం ఉపాధ్యాయులు శుక్రవారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో వాంకుడోతు రమేష్‌బాబు, మూడ్ రమణ, పూలాసింగ్, నాగునాయక్, హతిరాం పాల్గొన్నారు.

వ్యవసాయ కళాశాల విద్యార్థుల ఆధ్వర్యంలో ర్యాలీ

ర్యాలీలో ఏజీ కాలేజీ విద్యార్థులు,స్టాఫ్

అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 17 : కోల్‌కత్తాలోని జూనియర్ మహిళ డాక్టర్‌పై అత్యంత పాశవికంగా జరిగిన లైంగిక దాడి, హత్యకు నిరసనగా శుక్రవారం స్థానిక ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ కళాశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ప్లే కార్డులు చేపట్టి నినాదాలు చేశారు. దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అసోసియేట్ డీన్ హేమంత్, ప్రొఫెసర్లు రాంప్రసాద్, రెడ్డిప్రియా, విద్యార్థులు పాల్గొన్నారు.

ఓటరు జాబితా క్రమబద్ధీకరణ ప్రారంభం

జాబితాను తాయారు చేస్తున్న పంచాయతీ సిబ్బంది

అశ్వారావుపేట టౌన్, ఆగస్టు 23 : రాష్ట్ర ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు పంచాయతీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఎన్నికల అధికారులు ఓటరు ముసాయిదా ప్రక్రియను ముమ్మరం చేశారు. శుక్రవారం మండలంలోని అన్ని పంచాయతీల కార్యాలయాలలో సిబ్బందిఓటరు లిస్టులను క్రమబద్ధీకరించే పనిలో నిమగ్నమయ్యారు. తహసీల్దార్ కృష్ణ ప్రసాద్ పర్యవేక్షిస్తుండగా బీఎల్ఓలు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ఓపెన్ స్కూల్ వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

మాట్లాడుతున్న ఎంఈవో కీసరి లక్ష్మీ

అశ్వారావుపేట టౌన్, ఆగస్టు 23 : మండల విద్యాశాఖ అధికారిణి కీసరి లక్ష్మీ చేతుల మీదుగా ఓపెన్ స్కూల్ గోడపత్రికలను శుక్రవారం స్థానిక ఎంఆర్‌సీ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఈవో మట్లాడుతూ సార్వత్రిక విద్యా విధానం ద్వారా ఈ విద్యాసంవత్సరానికి గాను 10 తరగతి, ఇంటర్ తరగతుల నిర్వహణకు అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని తెలిపారు. తరగతుల ప్రవేశానికి సెప్టెంబర్ 8 వరకు ఎటువంటి అపరాధ రుసుము లేకుండా దరఖాస్తు చేసుకోవచ్చని తెలియజేశారు. పూర్తివివరాలకు 9000309028, 9491638599 నంబర్‌లను సంప్రదిచాలని సూచించారు. కార్యక్రమంలో కాంపెక్స్ హెచ్ఎం పీ.హరిత, సీహెచ్ వెంకయ్య, పీ.వీరేశ్వరావు, కొఠారు చలపతిరావు, జే ప్రవీణ్, పరబ్రహ్మచారి పాల్గొన్నారు.

జాతీయ అంతరిక్ష దినోత్సవం

దుమ్ముగూడెం, ఆగస్టు 23: మండలంలోని నర్సాపురంలో సూది రెడ్డి నాగిరెడ్డి ఆదిలక్ష్మి మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని ఫిజిక్స్ ఉపాధ్యాయుల సహకారంతో నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం బోళ్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మన ఇస్రో శాస్త్రవేత్తలు అద్భుతమైన ప్రయోగాలు చేసి చంద్రయాన్-3ని సాధించారని, ఇది దేశానికి ఎంతో గర్వకారణమన్నారు. అనంతరం పాఠశాలలో వ్యాసరచన, డ్రాయింగ్, వక్తృత్వ, పోస్టర్ మేకింగ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఫిజిక్స్ ఉపాధ్యాయులు చుక్కా శ్రీనివాసరావు, రామారావు, శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

యువతి అదృశ్యంపై కేసు నమోదు

అశ్వారావుపేట టౌన్, ఆగస్టు 23 : ఓ గిరిజన గ్రామానికి చెందిన యువతి అదృశ్యం కావడంపై శుక్రవారం పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్సై శివరామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని మల్లాయిగూడెం గ్రామానికి చెందిన యువతి డిగ్రీ చదువుకుంది. ఈ నేపథ్యంలోనే జూలై 26న ఇంటి నుంచి బయటకు వెళ్లిన యువతి తిరిగి రాలేదు. ఆచూకి కోసం గాలించినా తండ్రి ఫలితం లేకపోవడంతో రాతపూర్వకంగా శుక్రవారం ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

చెరువులో మృతదేహం లభ్యం

చర్ల, ఆగస్టు 23: మండలంలోని ఆర్ కొత్తగూడెం చెరువులో ఓ మృతదేహం లభ్యమైంది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా.. మండలంలోని దానవాయిపేట గ్రామానికి చెందిన కణితి సీతారాములు (41) రెండు రోజుల క్రితం ఇంటి నుంచి వెళ్లి తిరిగిరాదు. సీతారాములు కోసం కుటుంబ సభ్యులు అన్ని చోట్ల వెతికినా ఆచూకి లభించలేదు. శుక్రవారం ఆర్ కొత్తగూడెం చెరువులో శవమై కనిపించాడు. చెరువులో ఉన్న మృతదేహం విషయం తెలుసుకున్న స్థానికులు చర్ల పోలీసులకు సమాచారం అందించారు. మృతుడు మతిస్థిమితం కోల్పోయి తిరుగుతుంటాడని స్థానికులు పేర్కొన్నారు. పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అనుమతులు లేని ల్యాబ్ సీజ్

దుమ్ముగూడెం, ఆగస్టు 23: దుమ్ముగూడెం పీహెచ్‌సీ పరిధిలోని పెద్ద ఆర్లగూడెంలో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న ల్యాబ్‌ను వైద్యులు పుల్లారెడ్డి శుక్రవారం తనిఖీ చేసి సీజ్ చేశారు. జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం నుంచి అనుమతి తెచ్చుకునేంతవరకు ల్యాబ్‌లో పరీక్షలు నిలిపివేయాలని నిర్వాహకులను ఆదేశించారు. అనంతరం ఫ్రైడే..డ్రైడే కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. జ్వరాలు ఉంటే ఆయుష్మాన్ ఆరోగ్యమందిర్ లేదా పీహెచ్‌సీలో పరీక్షలు చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ల్యాబ్‌ను సీజ్ చేస్తున